# మిస్టర్ కన్నింగ్‌హామ్

చదువుకోటానికి వచ్చావా? దొంగల్ని పట్టడానికి వచ్చావా ప్రిన్సిపాల్ ధర్మారావు వురిమాడు.

కన్నింగ్‌హామ్ నిరుత్తరుడై చూస్తూ నిలబడ్డాడు.

విద్యార్థులంతా తెల్లబోయారు. ప్రిన్సిపాల్ అలా పక్షపాతం చూపుతాడనుకోలేదు. మెచ్చి మేకతోలు కప్పుడని ఆశించారు. లాబోరేటరిలో యేదో ఒకటి పోతూనే వున్నది రెండేళ్ళ నించీ. యెవరో ఒక సైన్సు విద్యార్థి ఆ పోయిన వస్తువు ధర చెల్లించాల్సి వస్తున్నది. ఈ మారు ప్రిజమ్ పోయింది.

రాజారావ్ వొక్కడి మీదకే యే నేరమూ, దొంగతనమూ యెక్కలేదు.

రాజారావ్ తండ్రి సాముద్రికవేత్త. పామిస్ట్రి చదివాడు. చెయ్యి చూసి, చేతిలో గీతలు చూసి ఆయన చెప్పేవి అక్షరాలా నిజమౌతున్నాయని పేరుబడ్డాయన.

ధర్మారావుగారు డబ్బు యిబ్బందులలో వుండేవాడు. చిడిముడిపాడూ చికాకూ వచ్చేవి. మిత్రులు వినోదంకోసం చేతులు చూపించుకుంటూ ధర్మారావు చేయి చూపించారె.

కళ్ళజోడు సరిగా దిద్దుకుని, సాముద్రికవేత్త ధర్మారావు కుడి అరచేతిలోని గీతలు పరిశీలించాడు.

'మీకు తల్లివేపు నించీ, పింతండ్రి వేపునించీ ధనమూ, ఆస్తి చెందబోతున్నాయి. మంచి హోదాలోకి పోతారు. మీ రైవల్ ప్రమాదంలో పోతాడు అధికారి అయాక యిక మీకు ఓరుగుండదు" అన్నాడు వేత్త.

ఒక ప్రియమిత్రుడు నవ్వుతూ అడిగాడు.

మా మిత్రుడికి పెళ్లియోగం, సంతతియోగం వున్న య్యా బ్రహ్మచర్యకు రాసి వున్నదా? మరీ దూర్వాసుడూ, విశ్వామిత్రుడూ అవుతున్నాడు. వుండుండి పరశురామావతార మెత్తుతాడు గూడాను. వయస్సు ముదురుతున్నది. ఐదోపడిలోకి పోతున్నాడు."

మళ్లా అరచేయి పరిశీలించాడు వేత్త.

"ఈ గీత చెరిగిపోయి సరిగా కనబటంలేదు. మీమిత్రుడు టెన్నిస్ ఆడతాడేమో. ఒరిపిడికి గీతలు కలిసిపోయాయి. అంత రూఢిగా చెప్పలేను. కానీ గరూస్థ్యం యెప్పుడో లంకించుకుంది ఈ గీత కూతురున్నదని చెపుతున్నది లేదా కలగబోతున్న దేమో అని కళ్ళెత్తి కళ్ళజోడు మీది నుంచి ధర్మారావు ముఖం మీదికి దృష్టి పోనిస్తే, కొరకొరలాడే కళ్ళూ, పటపటలాడే పళ్లు కంటబడ్డాయి. శాపమిస్తాడేమో నన్నట్లు లేచాణ్ణు సాముద్రికవేత్త.

"మరొకరికి చేయి చూపమనండి. నేను సరిగా చెప్పలేదేమో! కాని ఆస్తి దఖలు పడటం, హోదాలోకి పోవటం జరగబోతున్నాయి" అని వుత్తరీయం ఒద్దుకున్నాడు. "వెళ్లొస్తా" అని నిర్గమించాడు.

మిత్రులంతా నవ్వారు. ధర్మారావు వీపు చరిచారు,

"భలే వాడివి" అన్నారు.

సాముద్రికం నిజమైంది. తల్లిపోతూ, తనపేర వున్న యాభై వేలూ, కొడుకు ధర్మారావుకే చెందాలనీ, తన ఒంటిమీద బంగారం కూతురుకి చెందాలనీ మరణ శాసనం వ్రాయించి, సాక్షి సంతకాలు పెట్టించింది.

పింతండ్రి తన మేడ తన అన్నకొడుకు ధర్మారావుకి చెందాలనీ, భార్యపేరు యెవరికీ చెందగూడదనీ వీలునామా వ్రాయించాడు. భార్యపేర డబ్బున్నది.

ధర్మారావు సాముద్రికం విశ్వసించాడు గానీ, రెండో విషయం పైకి రాకుండా వుండాలనీ చూశాడు.

సాముద్రికవేత్త చెప్పినవి నిజమైనాయనీ, చేతి గీతలు చూసి చెప్పగలిగాడనీ ఆయనమీద గురీ గౌరవం యేర్పడ్డాయి. ఆ వేత్త కొడుకే రాజారావు. వాడికి ఫస్టుక్లాస్ ఫస్టురాంక్ యిచ్చి పంపాలనే ఆలోచనలో వున్నాడు ధర్మారావు. ఇప్పుడంతా తల్లకిందులైంది.

రాజారావుని డీబార్ చేయమని లెక్చరర్స్ కమిటీవారూ, మేనేజరూ నిర్ణయం తెలిపారు. ప్రైవేట్ కాలేజీ ప్రిన్సిపాల్ ధర్మారావు. పురప్రముఖులంతా కలిసి పెట్టుకున్నారు. ప్రముఖులలో ఒకలక్షాధికారి లక్షరూపాయలు విరాళంగూడా యిచ్చాడు.

రహస్య సమావేశం పెట్టి యెట్లా దొంగతనం బైటపడిందీ లాగాడు ప్రిన్సిపాల్.

కన్నింగ్‌హామ్ నిలబడి నవ్వుమొహంతో చూస్తున్నాడు. తక్కిన విద్యార్థులు నిలబడేవున్నారు. అంతా యిరవై లోపు వయస్సువారే.

"ఇంటి నించీ ఆవకాయ, నిమ్మకాయా, వూరగాయలు తెచ్చుకుంటాడు సార్! రాజారావు. యెవరికీ పంచడు. మెస్‌లో భోజనమౌతూనే ఆ రెండు సీసాలు పట్టుకుపోతాడు. అవి ముద్దురంగు సీసాలైనా, అతనువేసుకునేప్పుడు కనపడేవి. రూమ్‌లో

ఓసారి చూస్తే పెట్టెకు తాళంవేసుకోటం మరిచిపోయి బాత్‌రూం టబ్ అడటానికి వెళ్లిపోయాడు. మేము రివైజ్ చేసుకుంటున్నాము మాలో ఒకడు అన్నాడు

'పెట్టె తాళం వేసుకోటం మరిచిపోయాడోయ్! ఇంకా యెన్ని సీసాలున్నాయో చూతామా"

అక్కర్లేదు యెత్తి చూస్తే బరువువల్ల తెలిసిపోతుంది" అన్నానండి

చూద్దాంరా! అన్నారుసార్

పెట్టె బరువుగానే వుంది నెలమీద అనించబోతుండగా చేయి జారింది ధన్‌మని చప్పుడౌతూ కిందికి దిగింది, పెట్టె మూత యెత్తాడొక ఫ్రెండ్, ఆవకాయ సీసా వొరిగి మూతవూడి పూటా, నూనె దుస్తులమీదికి కారిన్దైసార్ అందరం తెల్లమొహం తేశాం. సార్! నాకే కష్టమనిపించిందిసార్ రేపటికి మార్చుకు నెందుకు సూటులేదే! అని విచారిస్తుండగా కంప్లైంట్ చేస్తాడేమో నని భయపడుతూ దుస్తులు తీసుంటే లాబ్‌లో పోయిన ప్రిజం కంటబడింది ఇంతలో తక్కిన విద్యార్థులూ వచ్చేశారు సార్ ఫ్యూన్ వంటవాడు వచ్చేశారు సార్ ఇదివరలో పోయిన వస్తువులు ధరలు చెల్లించిన స్టూడెంట్సు కిరగబడి, రాజారావ్‌కి క్లెప్టోమానియా వుంది ఇందులో వూరగాయ దాచడమేమిటనీ దుస్తులు తీస్తుంటే పార్కర్‌పెన్, పాకెట్ డిక్షనరీ వంటివి పోయినవి చిన్నవి కంటబడ్డాయిసార్. అని నవ్వునాపుకుంటూ, నోటి మీద వేళ్లు వేసుకుని, "లిప్‌స్టిక్, జూకాలు, నెయిల్ పెయింటు సీసా, ఖరీదయిన రేజర్ కంటబడ్డాయండి' అనిచేతులు కట్టుకుని నిలబడిపోయాడు కన్నింగ్‌హామ్. తక్కినవాళ్లు తలూపారు.

అందర్నీ పంపేశాడు ప్రిన్స్‌పాల్. తర్వాత అత్యవసర సమావేశం జరిపి, కమిటి తీర్మానానికి తలవొగ్గి, ఇంతవరకు యెవరెవరు చెల్లించారో వారి డబ్బు రసీదులు చూపమని చెల్లిం చేశారు.

"రాజారావ్ పానయే కాలేజీ వదులుతాడు' అన్నాడు ధర్మారావు. కమిటీ అంగీకరించింది.

ప్రిన్సిపాల్ కన్నింగ్‌హామ్‌ని పిలిపించాడు.

"నీ నేరపరిశోధనకి సంతోషించాగానీ, పరీక్షలూ, ప్రాక్టికల్సు ముగిసిన మరునాడే నీవు దయచేయ్, సర్టిఫికెట్సు కోసం వచ్చే అవుసరంవుండబోదు. రైటర్ నరసయ్యకు ఆర్డర్సు వ్రాసి చెప్పి ఉంచుతాను. నీ సర్టిఫికేట్సు పోస్టులో నీ యింటికి వస్తుంది. అడ్రస్ రైటర్‌దగ్గరుంచిపో" అని సీరియస్‌గా చూస్తు చెప్పాడు.

"థాంక్యూ సర్ అని నవ్వుతూ వెళ్ళిపోయాడు కన్నింగ్ హామ్.

## 2

డిగ్రీపొంది, జాబ్‌లో కెళ్లాడు కన్నింగ్‌హామ్. పనియెక్కువగా వున్నది తండ్రి వద్దనుంచీ వుత్తరం రాలేదు. ఆయన రెగ్యులర్‌గా వక్షానికో కార్డు వ్రాస్తాడు. డ్రాయర్ పొరుగు మూసి తాళం చెవి తిప్పుతుండగా ప్యూన్ టెలిగ్రామ్ తెచ్చి అందించి సంతకం చేయించుకెళ్లాడు. విప్పి చదివితే తండ్రి మంచంలో ఉన్నాడు. కలవరిస్తున్నాడని అందులో విషయం.

సెలవు చీటి వ్రాసి యిచ్చాడు. ఆఫీసరు అందగానే పర్మిషన్ పొందాడు. తాళాలు అప్పగించాడు. బయలుదేరబోతుండగా ట్రంక్ కాల్ వచ్చింది రిసెప్షనిస్టు చెప్పింది. వెంట వెళ్లాడు కన్నింగ్‌హామ్-

పెదతండ్రి కొడుకు రాఘవ పలికాడు. 'చూపులందవేమో! వెంటనే బయలుదేరి రా! ఒకవేపంతా పడిపోయింది. అపస్మారకం వస్తుంది. నువ్వు హాస్పిటల్‌కే రావాలి అని పెట్టేశాడు.

అన్నీ సమకూర్చుకుని, జీతం తెచ్చుకుని ఆమమేఘాల మీద ప్రయాణం చేసి హాస్పిటల్ ముందున్నాడు. రామమ్మవ్యాధుల స్పెషలిస్టు రాఘవ రూమ్‌కి చేరాడు.

"కూచో తమ్ముడూ! తీసికెళ్లి చూపిస్తా, కాఫీ తాగు అని కాఫీ కప్పు ముందుంచాడు

'పిన్నితో ఘర్షణ పడకు బాబాయ్! అంటే నామాట విన లేదు బాబాయ్ పిన్ని తన మేనగోడల్ని నీకు పెళ్ళి చేస్తానంటుంది బాబాయికిష్టంలేదు "అదేం సంబంధం! బంగారమంటి కొడుక్కి నీ పెద్దకొడుక్కి చేసుకో అన్నాడు బాబాయి పిన్ని తనమాటె నెగ్గాలని ఘర్షణ పెంచింది- బాబాయి గుండె జబ్బు మనిషి అయున్ని రెచ్చగొట్టకు అని వారిస్తింగిస్తే పిన్ని నన్ను దూషించింది

నీమల్లే కులంలేనిదాన్ని రహస్యంగా పెళ్లాడేదాకా చూస్తూ కూచోవాలా! నిశ్చయ తాంబూలాలు పుచ్చుకోవాల్సిందే- అని తన మేడగోడల్ని అన్ననీ పొగడుతుంటే బాబాయికి హైపర్ టెన్షన్ వచ్చి, రక్తపోటు వచ్చి నోటికొచ్చినట్లు తిట్టి పడిపోయి నాడు- ఒకవేపంతా పెరాలైజ్ అయింది- మాటగూడా క్లియ

ర్గా రావటంలేదు నువ్వు దయగా మాట్లాడు చాలు- అయన యెన్నిక చేసినమ్మాయినే చేసుకుంటానని భరోసా యివ్వు పద" అని లేచాడు-

తండ్రి బెడ్ వక్కన నిలబడగానే, కళ్లు విప్పి బాగున్న చెయ్యి యెత్తి కొడుకును తాకాడు తండ్రి, మొహం ఉబ్బరించి యెర్రగా అయింది- మాటలు తడబడి సరిగా చెప్పలేకపోతూనే చెప్పేశాడు

నానా! వచ్చేశావా? నేను పోతున్నా, తండ్రిగా నేను నీకు చెప్పేదేమనగా, రెండో పెళ్ళి చేసుకోకు, చాతైతే పెళ్ళి మానేయ్! స్వేచ్ఛ వదులుకోకు, ఆడదానికి లొంగకు, ఎ అన్నవాడు బి అనాల్సివస్తుంది. నీ పవిత్రల్లివేపువాళ్ళని చేసుకోకు, వారివేపు పిచ్చి కాన్సరూ వస్తున్నాయి, వస్తాయి, నీ సంపాదనంతా మందులకు సరిపోతుంది. అంతగా ఒంటరితనం బాధాకరమైతే స్త్రీని తెచ్చి అణిచివుంచాలి. అదే మగతనం. నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి, అందులో డబ్బుతో వచ్చిన ఆడది మరీ ఆడిస్తుంది. లేని యింటి పిల్లను తెచ్చుకుని, వున్న యింట్లో పిల్లనివ్వాలని పెద్దలన్నారు. నాకోసం యేడవకు, నాకు అపరకర్మలలో నమ్మకం లేదు, నాకేం చేయకండి, బతికి ఉన్నన్నాళ్ళూ నన్ను చుట్టుకున్న కర్మ చాలు, నేను కన్నందుకు, నేను పెంచినందుకు మీరు అన దమ్ముల విశ్వాసం కలిగి చదివారు. ఉద్యోగాలలోకెళ్ళగా చూశాను, అదే స్వర్గం. గోదానం చేయవోకు, వైతరణి యిక్కడే దాటాను అంటుండగానే యెగ శ్వాస వచ్చింది.

అన్నకొడుకు రాఘవ, ఉద్రేకపడకు బాబాయ్! అంటున్నాడు, తల వాల్చేశాడు తండ్రి.

3

అపరేషన్ జరిగి, జబ్బు నయమై కోలుకుంటున్నా, అన్న విజయ విదేశం నించి వచ్చాడు. బంధువులు పూదర పెట్టారు. పిన్ని రామాయమ్మ వలవలా యేడ్చింది, నెత్తి కొట్టుకుని, కొడుకుల్ని వాటేసుకుని తన తప్పు లేదని విల పించింది.

పెద్దదాన్నయినాను, చేతికింద ఆసరాగా వుంటుంది మేనగోడలని, వదిన సాయంగా వుంటుందని పెళ్ళి నిశ్చయం చేద్దామంటే, వూరికే ఆవేశపడి మంచాన పడ్డారు విజయా! నువ్వూ విదేశంలో యెవర్నో చేసుకుంటివి, వాళ్ళ అలవాట్లు, కట్టు బొట్టూ ఆచారాలు వేరు. చెయ్యలేకపోతున్నానని యేడిస్తే కసిరి కొట్టి, వంటమనిషిని పెట్టుకో? అన్నారు విజయా, అంతే గాని మేనగోడల్నే చేతాంలే అనలేదు, చాలా పట్టుదల మీ నాన్నకు అని భోరుమన్నది.

తండ్రి వద్దని చెప్పి పోయినా, బంధువుల వత్తిడికి లోనై అన్నదమ్ములు కర్మలన్నీ యథావిధిగా చేశారు, అయిదు వారాలుండి విజయ వెళ్ళిపోయాడు.

పిన్ని గోడు వింటూనే, తలూపుతూనే మెత్తబడు తున్నట్టు లొంగిపోతున్నట్టు కనిపిస్తూనే నవ్వు మొహంతోనే వున్నాడు కన్నింగ్ హామ్. పిన్ని కొంత వూరట చెందింది.

మూడునెలల లోపల చేసుకోవచ్చు అని సూచిస్తూ గుర్తు చేసింది పెళ్ళి. మవ్వ మా వూరు పోయి అందర్నీ చూసి రా అన్నది.

నువ్వు పుట్టింటి దీపం చూడాలన్నారు గదూ పిన్నీ! అదయాక యిద్దరం వెళ్ళి అందరికీ కనపడి వద్దాంలే అని తప్పించుకోగలిగాడు.

ఒప్పుకున్నట్టే పిన్ని సంబరపడింది. ఇహ యీ యింటిని యేకచ్ఛత్రాధిపత్యంగా యేలచ్చని తలచింది. తన కొడుకు లింకా సంపాదనలో కెళ్ళలేదు.

మూడునెలలు కాదు గదా ఆరు నెలలైనా పెళ్ళికొడుకు అందలేదు. నమ్మిస్తూనే వున్నాడు, నిశ్చితార్థం చేసుకోవద్దూ? పిల్ల యీడేరకముందే చేసుకుంటే దగ్గర పెట్టుకుంటే భయ భక్తులు కలిగివుంటుంది. ఇలా కలగంటుండగా యీడాది వెళ్ళి పోయింది. యేడూరి పెట్టటమైపోయింది.

యెదురు చూస్తుండగా వూళ్ళో పాగ రాజుకుని వూరంతా కమ్మసాగింది. నిప్పు లేనిదే పొగ పుట్టదే అని ఆలోచించింది పిన్ని. విజయ తమ్ముడు గృహస్థయినాడని తెలిసి, మోస గించాడు, నమ్మించాడు, టక్కరివాడు అని తిట్టింది. ఆమె పుట్టింటివారే ఆ పొగ రాజేశారు, వాళ్ళు గ్రామం విడిచి, పిల్లల చదువులకని పట్నంలో వుంటున్నారు. ఉద్యోగాలూ చూచు కుంటున్నారు

అయిదో ఆబ్దీకం నాటికి సవితికొడుకులిద్దరూ ఊడిపడ్డారు. ఆవేశపడుతూ అడిగింది పిన్ని.

నిన్ను గురించి యిలాటి వార్తలెందుకు పొక్కాయి? యెవరమ్మాయి? యేం కులం? నీకన్న పెద్దదా? ఉద్యోగం వెలిగిస్తున్నదా? మాటమాత్రం నాకు తెలియజేయలేదేం? మీ నాన్న పోకముందే చేసుకున్నావా?

భీష్ముడు అర్జునుడిమీద శరంవర కురిపిస్తున్నట్టున్నాయి ప్రశ్నలు.

చేసుకోలేదు పిన్నీ! డబ్బేది? సిటీలో వెలకైదువేలు చాలవు, నేనింటికొచ్చి తీసికెళ్తున్నానా? పొలం మీది ఆదాయం నీకే అందుతున్నది అని నవ్వాడు కన్నింగ్ హామ్.

విజయ అన్నాడు. ఉద్రేకపడతావెందుకు పిన్నీ! నీ మేనగోడలికి మంచి సంబంధమే కుదిరిందని రాఘవ అన్నయ్య చెప్పాడు. నీకు రక్తపోటు వస్తున్నదనీ మందు లేస్తున్నాననీ చెప్పాడు. నువ్వు గూడా నాన్నలాగా అన్యాయం చేస్తే, పిల్లలేమౌతారు? ఆవేశపడకు పిన్నీ!

సాకారం బాగున్నది విజయా! అని పిన్ని టక్కరి కొడుకు నడిగింది. మీ నాన్న పోయేప్పుడు నామీదేం చెప్పారు నీకు? నీకేదో చెప్పాలనే ప్రాణాలు గట్టిబట్టుకున్నట్టున్నారు. చెప్పేసి ప్రాణాలు వదలినట్టున్నారు అంటూ అనుమానంగా చూసింది.

డాక్టర్ రాఘవ వచ్చి తమ్ముళ్ళ నిద్దర్ని పిలిచాడు, పోదాం రండి, హాస్పటల్లో కొత్తభాగం ఓపెన్ చేస్తారివాళ, డియెమ్మెస్ వచ్చి రిబ్బన్ కత్తిరిస్తాడు. అలా అని పిన్ని వంక చూశాడు.

నీ మేనగోడల్ని డాక్టర్ సుగుణ జాన్సన్‌కి చూపాము పిన్నీ! అన్ని పరీక్షలూ చేయిస్తానని మానసిక ఆరోగ్య నిలయానికి తీసికెళ్ళి చేర్పించింది.

అక్కడికెందుకూ పిల్లని? అంటున్నది పిన్ని. వీళ్ళు ముగ్గురూ వెళ్ళిపోయారు.

యెక్కడ చేర్పించారూ అని ఆలోచిస్తూ నిలబడింది పిన్ని.

## 4

మీకు మీ తండ్రిగారేమని నామకరణం చేశారో తెలియదు గాని సార్! నే పెట్టిన పేరే బాగా నప్పింది మీకు అని నవ్వింది గిరిజ.

కన్నింగ్ హామ్ తన ప్లేటులో అన్నీ వడ్డించుకుంటూ నిలబడి వున్నాడు.

నువ్వు పెట్టిన పేరు బ్రిటన్ల పేరల్లే ఉన్నది. బకింగ్ హామ్, నట్టింగామ్ అలాగా, మనిషీ అలాగే వున్నాడు గూడాను, యెలా పెట్టగలిగావూ వద్మినీ హిల్డా అడిగింది.

తగినంత కారణముండాలిగా అన్నది ఖాళీ కుర్చీ కంట బడగానే దానిమీద కూచుని తింటున్నది.

లేకేం ఉన్నది. భారతమంతా కార్యకారణ సంబంధ మున్నదని చెపుతున్నది అన్నది గిరిజ.

వారంతా గెట్ టుగెదరని డిన్నర్ యేర్పాటు చేసుకుని యెవరికి చేతైంది వారు చేసి తెచ్చారు. బల్లమీద వుంచి, ప్లేట్లూ, స్పూన్లూ, ఫోర్కులూ, మంచినీళ్ళ గ్లాసులూ వుంచి, కావల్సినవి పెట్టుకు తింటారు, తింటున్నారు. కబుర్లాడుతున్నారు.

కన్నింగ్హామ్ అసిస్టెంట్‌గా పనిచేయలేక రిజైన్ చేశాడు. గొఱ్ఱె తోకలాగా జీతం, గొఱ్ఱెలాగా తల వూపాలిట, కొంతమంది

మిత్రులతో కలిసి డిపార్ట్‌మెంటల్ స్టోర్ అని మోడరన్ పద్ధతుల మీద బిజినెస్ రన్ చేస్తున్నారు.

నీ మతమేమిటి? నువ్వు చదివే గ్రంథాలేమిటి? బైబిల్ లోవి ఉదహరించాలి అన్నది పద్మిని.

అవీ ఉదహరించగలను అన్నది శాంటూనే.

మరి యేదీ? భారతంలోవే గభిక్కిన చెప్తున్నావు, చాలా సార్లు నోటీస్ చేశా.

దానికీ కారణమున్నది. నా రక్తంలో హిందూ మత మున్నది. మా ముత్తాత బ్రామిన్, అందులో పైదీకి, మా తాత మంచి అందమైన అమ్మాయిని డబ్బున్న అమ్మాయిని వదులుకోలేక యిస్లామ్ పుచ్చుకున్నాడు. నా పెత్తండ్రి ఆర్య సమాజ్, మా అత్త రాధాస్వామి భక్తురాలు, మా పిన్ని శాయి బాబా భక్తురాలు.

స్టాప్, అసలు టాపిక్ మానేస్తున్నావు.

ఆయనతో సరదాగా మాట్లాడుతున్నప్పుడల్లా ఒక్కొ సంగతి బైటబడింది. అర్యులలో ఆర్యులకు తిండికై, నిలువ నీడకై యుద్ధాలు జరిగేవి, బలాబలాలు తేల్చుకునేవారు. అలా సప్తసింధు ప్రాంతంలో స్థిరపడుతున్నప్పుడు, అస్సీరియా, అబిసీనియా, బాబిలోనియా, మెసపొటేమియాల నించి జనం తరుముకొస్తుంటే తగినన్ని ఆయుధాలు లేక, సైన్యం లేక యింకా కింది ప్రదేశానికి నడిచి, హిమాలయ ప్రాంతంలో స్థిర పడ్డారు ఆర్యులు, అదే ఆర్యావర్తం.

అలాగే వాళ్ళ పిన్ని చేసే దాడికి యెదురు దాడి చేయ లేక నా వద్ద స్థిరపడ్డారు. అన్నీ యెగ్గొటి నేర్పుగా టోపీ పెట్టారు. అవన్నీ యెందుకులే పద్మినీ, మొహం చూస్తు మోసపోతున్నా మని మరిచిపోతాం. హాలంతా తిరుగుతూ, మధ్య మధ్య ఖాళీ కుర్చీలమీద కూచుని పళ్ళెంలోవి అరగిస్తున్నారు. మళ్ళా వెళ్ళి రుచిగా వున్నవి వడ్డించుకుంటున్నారు. మగవాళ్ళు వింటూ నవ్వుతున్నారు.

విక్టర్ రాజు వీళ్ళ మధ్యకి వచ్చి అన్నాడు.

అలా అయితే ఆడవాళ్ళకూ పేర్లు పెట్టచ్చు గదండీ. మగ వాడిని వంచించిన ఆడవాళ్ళూ ఉన్నారు. లేరంటారా?

ఇప్పుడదిగాదు పాయింట్. ఆ పేరెందుకు పెట్టావు అని పద్మిని అడిగితే చెప్పాను అన్నది.

మళ్ళా తన స్నేహితుల వంక చూస్తు అన్నది.

బాలానందంలో తీపి తీపి జేజేలూ అంటూ వినబడేది. అలాగా తీయని మాటలు విని అదంతా నామీద ప్రేమే, నన్ను మోహించాడనుకున్నా, అంతా మిధ్య, మొదట్లోనేమో రాత్రి పదింటికి సినిమాకి తీసికెళ్ళేవాడు, సర్కస్‌కీ అంతే, పగలు యెవరైనా తెలిసిన మొహం తారసిల్లితే, పరాయి మనిషిని చూసినట్టు, యేదో పని వుండి పలకరిస్తున్నట్టూ నటించి పారి పోయేవారు. ఒకచోట ఉండాల్సి వచ్చింది, అప్పుడూ అంతే, యెవరైనా పార్టీకో ఫంక్షన్‌కో పిలిచారనుకోండి.

ఛీఫ్ భార్యా రత్నమ్మగారు నిన్ను తనతో తీసికెళ్తా పంపమన్నది, నువ్వు వాళ్ళింటికి వెళ్ళి ఆవిడ కారులో ఆవిడతో

వెళ్ళు అనేవారు. మెల్లిగా గ్రహించాను, తాను వెళ్ళి చెప్పి వుంచేవారు, వస్తుంది, మీతో తీసికెళ్ళండి అని. చివరికోసారి నిలేశా, వెంట వస్తే యేమౌతుందీ? అని, నవ్వుతూ దూరాన కనిపిస్తున్న, వాగుతున్న కన్నింగ్హామ్‌ని చూసి ఊరుకున్నది.

చెప్పు, చెప్పు, ఆపావేం, ఇంటరెస్టింగా ఉన్నది. యెవరిదో కళ్యాణం గుర్తు లేదు. మీ క్రిస్కిప్టులోదే, కళ్యాణంబు వినంగ నాకు మదిలో కౌతూహలంబయ్యెడిన్ అన్నాడట. సరీగా చెప్పవా? జేబున్నీసా బేగం వడకింటూ అన్నది.

అందరు తెచ్చినవీ బాగున్నాయి బీగం! మీ స్వీట్‌పులావ్ తీయగా మెత్తగా ఉన్నది, దీనిలో వేసిన కూరలూ రుచిగా ఉన్నాయి అన్నది విమలా పీటర్!

ఆనాడు, ఆ నవ్వూ ఆ మాటలతో కన్నింగ్ హామ్ అని పిలవబుద్ధి అయింది బీగం!

యేమన్నాడు, వెంట వెళ్తే యేమౌతుందటా? వాసుకి మళ్ళా గుర్తు చేసింది. ఆమె తినటమైపోయింది.

కళ్యాణం లేదుగా వినటానికి?

అందుకే కౌతూహలంబయ్యెడిన్.

నిన్నే అవమానిస్తారు, నీకే బాధ కలుగుతుందీ, మీలో యెవరూ వో తల్లికి వో తండ్రికి పుట్టలేదైపాయె, ఆ సంగతెత్తి నవ్వుతారు అన్నారు.

అంటే నా జన్మ మంచిది గాదంటున్నారా? అదేనా మీ కల్చరూ? అన్నా. దానికి మళ్ళా సమ్మోహనంగా నవ్వాడు కన్నింగ్‌హామ్. మీరంతా తలొక మతం పుచ్చుకున్నారు

గదూ. దేనిమీద ప్రమాణం చేస్తారూ అని అడుగుతారు. మీరేమో యేదో లాభం చూసుకుని ప్రాస్పరౌదామని మతాలు మారారు అన్నాడు. మరి మీరు సౌదామిని కార్లో ఆమె పక్కన ఫ్రంట్ సీట్లో కనిపిస్తే యేమనరా? అన్నాను.

"బాగా అన్నావు. అది జూడాయిజం నుంచి, యిస్లామ్ నుండి, క్రిస్టియానిటీలోకి పోయింది సౌదామినికి యేమతం మారినా లాభించింది" అన్నది ప్రమీలాచౌదరి- ఆమె పాయి భక్తురాలు.

"యేమన్నాడు కన్నింగ్‌హామ్! అని నవ్వినాలుక్కరుచు కున్నది. తనకూ ఆపేరే గుర్తువచ్చింది.

సౌదామిని పక్కన కూచుంటేనే ఆమెకి పదివేలు ఒరిగిన ట్లుంటుందిట. ఆమె హబ్బీ బిజినెస్‌పనిమీద యెప్పుడూ విదేశాల్లో తిరుగుతూ వుంటాడుట. తెలియనివాళ్ళు కన్నింగ్‌హామే హబ్బీ అనుకుని కంగ్రాచులేషన్స్ చెపుతారుట యెంత సుందరుడే నీ మగడు! నీ కన్న చిన్నవాడు లాగా వున్నాడీ మన్మధుడు అం టారుట. దాందో కన్నింగ్‌హామ్ హృదయం ఊప్పొంగుతుందిట గిరిజ బాగా నవ్వింది.

"మరి గిరిజా ఆ కన్నింగ్ అంతా యెంజాయ్ చేస్తూనే వాళ్ళింటికిక్కూడా యెలా వెళ్ళగలిగావు? పద్మని అడిగింటి. ఆమె ఎగ్ పుడ్డింగు తింటున్నది.

'అదీ మోసమే చెప్పానుగదూ? ఆ నవ్వు చూస్తూ మోస గాడని మరిచిపోతామనీ"

"నువ్వు వెంటరారాదన్నాడనీ, వాళ్లింటికి తీసికెళ్ళలేదనీ అన్నట్టు గుర్తు" అన్నది బేగం.

'వాళ్ళ పిన్ని లేవటం లేదనీ, చాలా పశ్చాత్తాపపడిందనీ, బుద్ధిమంతురాలైన కోడలిని యింటికి తెచ్చుకోక తప్పుచేశాను" అని బాధపడుతున్నదిట. మంచాన పడిందట. యెవరూ ఒక్క దయగలమాట మాట్లాడరుట. కసిరికొడుతూ దెప్పుతూ యేడిపిస్తున్నారుట. సానుభూతి లేదుట" అలా మాయపన్ని ప్రయాణం చేయించి తీసికెళ్ళి పిన్నివద్ద ఉంపి తాను సెలవులేదని వెళ్ళిపోయారు. పనిమనిషిలేక, చీదరించుకొని యీసడించి కొట్టేందుకో మనిషిలేక, కోడలుపుట్టింటికెళ్లింది, రక్తపోటు వచ్చిందిపిన్నికి పిన్ని మంచంలోలేదు. నేనందగానే అవన్నీ నమీద ప్రయోగించి, కొంత పూరట చెందింది గానీ వంటంతా వంక బెట్టింది. వాళ్ళ ఆచారం పాటించలేక, అదిధి మర్యాద చెల్లించలేక, పిల్లలతో వేగలేక, వెళ్లిపోదానునుకుంటుండగా బంధువు వచ్చాడు.

నేను నీకు మామగార్ని ఔతాను. మీ మామగారి పింతండ్రికొడుకును. మీ అత్తగారిది మా ఊరే. అని తానే పరిచయం చేసుకున్నాడు. పిన్ని స్నానం చేసివస్తు బావి చుట్టూ నాచు పెరిగి గచ్చు జారుతున్న చోట చూడక కాలు జారిపడింది. కాలు చిట్లింది. తలకు దెబ్బ తాకింది. డాక్టరు బేండేజ్ చేసి సర్దరినించి తోలేస్తు 'అరువారాలు మంచం దిగరాదన్నాడు. తల గాయం నయంగావాలి. దాంతో యింకా పనితగిలింది. మామగారు ఆపసోపాలూ, ముద్దులూ, జపతపాదులు చూస్తు రోజులు గడుపుతున్నా. యెందుకయినా మంచిదని అరు బయట అవవున్న పందిరి పక్కగా మంచంమీద శయనించేదాన్ని అక్కడపాము

తిరుగుతున్నది. ఇంట్లో పడుకో" అనేవాడు మామగారు, పనిమనిషి కుదిరింది. దాని మొగుడు తాగివచ్చి కొడతాడుట. అది పడలేక ఒక నులకమంచం కుక్కిది తెచ్చి నా పక్కనే వాల్చుకుని పడుకుంటుంది. తెలతెలవారుతుంబగనే లేచి పనిఅందుకుంటుంది.

అత్తగారు పసతగ్గించి దయగ ఉంటుందనుకొంటే, అతిథి వరస బాగులేదు. పెళ్లిపోదామనిపించింది. పనిమనిషి బాగవే సాయపడుతుంది.

ఆరాత్రి నిద్రపట్టక తలుపు గడియ చప్పుడికి మెలకువ వచ్చింది. లేచిచూస్తే యెవరూ కనబడలేదు. అత్తగారు పిలుస్తుంది. లేచివెళ్లాను.

పెద్దగా అరుపులువినిపించి, బయటిదీపంవేసి వెళ్ళిచూస్తే పనిమనిషి చీర దిద్దుకుంటూ, తిట్టుతూ, యేరుస్తున్నది. మామగారిని ఆవుకుమ్మి కాళ్ళతో తొక్కింది. ఆయన నేలమీదున్నాడు

"ఇదేందయ్యా! మొగుడుతో వేగలేక యీడకొస్తె నువ్వ నన్నట్టుకున్నావే. నేనలాంటిదాన్ని కాను. ఆవువేపెందుకెళ్లావు? అది కొత్తమనిషిని కుమ్ముతుంది."

"నువ్వా కాశీ! కోడలనుకున్నాను. భోజనం పెడుతూ కన్నుకొట్టింది. నేను మా కన్నింగ్‌హామ్ యీడువాడినె. గ్రహించి వచ్చాను. ఆవు పక్కన దాక్కున్నట్టు కనబడి అటు రమ్మంటున్నదనుకున్నా. సరిగా కళ్లు కనపడక ముందుగా వెళ్తుంటే ఆవు కుమ్మింది. కిందబడ్డాను. తొక్కింది లేవలేను. నువ్వు దాని మంచం మీదెందుకున్నావు? అంటున్నాడు.

అకుక్కిమంచంలో పడుకోలేక కొంచెంసేపు నడుం వాలు ద్దామని యీ మంచంమీద చేరాను. నడుం చెప్పి, తెల్లారుతూనె పసై పొయె" అని చేతులాడించింది.

పిల్లలూ లేచి వచ్చారు, వాళ్ళ సాయంతో పనిమనిషి కాశీ సాయంతో యింట్లోకి మోసుకోచ్చి మంగంమీదుంచాము. మరునాడు హాస్పటల్‌లో చేర్పాము అయన నడుందెబ్బతినంది బండి పడిపోతే దెబ్బతాకిందని చెప్పాడు సర్జన్‌తో

"బలే వసందుగా వుంది, అని శ్రోతలు నవ్వారు-

కన్నింగ్‌హామ్‌కు ఉత్తరం పడేయలేదూ నువ్వు? పోనీ తానె రాలేదు, అనడిగారు అందరూ తినడమైంది

"లేదు అత్తగారు లేచేదాకా వుండి వచ్చేశా- వ్యాపార రహస్యాలు తెలుసుకు రమ్మని స్నేహితులు ప్రోత్సహించి అమెరికా పంపారుట- మరోచోట మరో వ్యాపారం పెడుతున్నారుట- నెనింటికి చేరాక వచ్చారు- వస్తునె 'మావాళ్లు నిన్ను బాగా చూశారా? యెన్నాళ్ళనించో కలవరిస్తున్నడు పిన్ని," అంటే యేం జరిగింది చెప్పాను, నవ్వుతూనెచెప్పా కంప్లయింట్‌లాగ చెప్పలేదు

యేమన్నాడూ కన్నింగ్‌హామ్ వాళ్ళ సంగతి తేలుస్తాను అన్నాడా? పద్మని అడిగింది

లేదులేదు ఆ స్వభావంపేరే కన్నింగ్- అట్లా చేస్తారు అనుకోలేదు' అని లేచి ప్లేటవతలుంచింది గిరిజ

ఇప్పుడూ అలాగే మాట్లాడుతాడా?

ఇప్పుడూ అలాగే మాట్లాడుతాడా? కన్నింగ్‌హామ్?

అ, ఆ మనుషులు మారరని నా అభిప్రాయం

యెట్లా చెప్పగలవూ

పిల్లలకు డిగ్రీలొచ్చాయి పెళ్లి చేద్దాము సంబంధాలొస్తున్నాయి అన్నాను

అంటే యేమన్నాడూ? మళ్లా కన్నింగేన?

అ, మావాళ్ళలొ యెన్ని పెళ్లిళ్లయా యొ ఒక్కళ్ళూ సుఖంగలేరు. ఒక్క కాపురం తిన్నగ లేదు, యెప్పుడూ యేదో తగాదాయే అన్నారు. నేనూ వదలక యేళ్ళుమీరకముందు చేసేయ రాదా అంటే ఆడపిల్లకి నలభై యెనిమిదేళ్ళ వరకు సంతానం కలిగే శక్తి వుంటుంది. మగవాళ్ళకు యెనభయ్యేళ్లొచ్చినా సంతానమిచ్చే శక్తి వుంటుంది. అలా నవలలూ, నాటకాలూ, పురాణగాధలూ వున్నాయి, రాజకీయాలలో అలాటి ప్రముఖులున్నారు. దాంతో కధంతా మొదటికొచ్చింది, అని అర్ధమైంది. నానాడూ యిలాంటి మాటలే విన్నా కాని పిన్ని కోరిక భగ్నం చేయాలనీ పన్నిన పన్నాగమని వూహించలేకపోయినా' అని బీడా నోట్లో పెట్టుకుంది.

అంతా నవ్వుతూ లేచి బీడాలందుకున్నారు.

చివరి ప్రశ్న వేశారు. "పిన్ని మేనగోడలు బావున్నదా? మంచి సంబంధమే వచ్చిందంటివే'

"ఇంకా మీరావిషయం మరచిపోలేదే. బాగానే ఉన్నదంటాము. బ్రెస్ట్ కాన్సరొచ్చి సర్జరీ జరిగింది. పెళ్ళయిన ఆరు నెలలలోనే మొగుడు భార్య మెంటల్ డిసీజ్ గుర్తించాడు.

ఆయన హోమియో వైద్యుడు. భార్యకాయనే వైద్యం చేస్తూ కంట్రోల్ చేస్తాడు. సంతానమూ కలిగింది.

అందరూ యిళ్లకు బయలుదేరుతున్నారు.

కన్నింగ్‌హామ్ వచ్చి అందరినీ పలకరించాడు.

"యేమిటీ చెవుతున్నావూ? మావాళ్లమీదేనా మా వాళ్లను అనే హక్కు నీకులేదు. అది కల్చరుగూడా కాదు.

అందరూ పెద్దగా నవ్వుతూ తమ కార్లవేపు వెళ్లారు.

[-][-]